01ATP19F_01ATP19F.qxd 19-08-2024 PM 10:57 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 20 ఆగష్టు 2024 పేజీలు : 04







## వాహనాల్లో టమోటాలు లోడింగ్ కావాలంటే అసోసియేషన్‌దారులకు కప్పం కట్టాలి

**- టమోటా రవాణా లారీ అసోసియేషన్ దారులపై చర్యలు తీసుకోవాలి - రైతులు,టమోటా బయర్లు.**

**- రైతులు,టమోటా బయర్లు బెంగుళూరు హైవే పై నిరసనతో వాహనాల రాకపోకలకు అంతరాయం.**



హైవే పై ధర్నా చేస్తున్న రైతులు,టమోటా బయర్లు









హైవేపై నిలిచిపోయిన వాహనాలు

**అనంతపురం రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం కక్కలపల్లి పంచాయితీలో గల టమోటా మండిలో టమోటాలు వాహనాలో లోడింగ్ కావాలంటే లారీ అసోసియేషన్‌దారులకు రైతులు,టమోటా బేయర్లు కప్పం కట్టాలసిందే టమోటా రవాణా కోసం లారీ అసోసియేషన్‌కు సంబందించిన వాహనాలనే ఉపయోగించాలని లారీ అసోసియేషన్‌దారులు హుకుం జారీ చేయడంతో దానిని వ్యతిరేకిస్తు హుకుం జారీ చేసిన అసోసియేషన్‌దారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులు,టమోటా బేయర్లు బెంగుళూరు హైవే పై దాదాపుగా 1గంట పాటు నిరసన తెలియజేసి కుర్టీలను పగలగొట్టీ వాటీకి నిప్పు పెట్టారు. ఈ సందర్బంగా రైతులు,టమోటా బేయర్లు మాట్లాడుతూ టమోటాలు లోడింగ్‌కు వెళ్లకుండా లారీ అసోసియేషన్‌దారులు అడ్డుపడుతుండంతో తోటలలో పికిన టమోటాలు అక్కడి ఉండిపోయి రెండు మూడురోజులకు మార్కెట్‌కు రావడంతో ధర తక్కువగా పోయి తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. టమోటా లారీ అసోసియేషన్‌దారుల ఇష్టానుసారంగా వ్యవహరిస్తు రైతులను,టమటా బేయర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం జరుగుతుందని అంతే కాకుండా టమోటా రవాణాకు లారీ అసోసియేషన్‌కు సంబందించిన వాహనాలనే ఉపయోగించాలని హుకుం జారీ చేయడంతో పాటు లోడింగ్‌కు రూ. 2 వేల నుంచి రూ.5 వేల వరకు ధరను పెంచారని వీటీ వలన అటు టమోటా బేయర్లు,ఇటు రైతు అందరం ఎంతో నష్టపోవడం జరుగుతుందని లారీ అసోసియేషన్‌దారుల హుకుంకు వ్యతిరేకంగా టమోటా బేయర్లు, రైతులందరం బెంగుళూరు హైవే పై నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. టమోటాలువాహనాల్లో లోడింగ్ చేయనికుండా అడ్డు పడుతు రైతులను,టమోటా బేయర్లను ఇబ్బందులకు గురి చేస్తున్న టమోటా రవాణా లారీ అసోసియేషన్‌దారులపై కఠిన చర్యలు తీసుకుని టమోటాలు వాహనాల్లో మునుపటీలాగే లోడింగ్ కొనసాగే విధంగా చూడాలని వారు అధికరులను కోరారు. రైతులు,టమోటా బేయర్లు బెంగుళూరు హైవే పై నిరసనతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పాడి వహదరులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఒ జి.రామకృష్ణారెడ్డి, ఎస్‌డిసి శిరీష, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 276 అర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆలకిస్తూ సంబంధిత జిల్లా అధికారులకు అర్జీల పరిష్కారం నిమిత్తం తగు సూచనలు జారీ చేస్తూ, రెవెన్యూ సమస్యలపై సంబంధిత ఆర్డీఓ, తహాశీల్దార్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఫోన్ ద్వారా మాట్లాడుతూ లబ్దిదారుల సమస్యలపై స్పందించి చర్యలు తీసుకునే విధంగా చూడాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారిగా వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అనంతరం అర్బన్, అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్‌కు సంబంధించిన సమస్యలపై ఎక్కువ అర్జీలు వచ్చాయని వీటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అనంతపురం అర్బన్ తహాశీల్దార్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కారుణ్య నియామకాల ప్రక్రియ త్వరగా పూర్తి చేసేవిధంగా చూడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోని ఖాళీ పోస్టులు భర్తీ చేయడం, పదోన్నతుల విషయంలో ఆయా శాఖల అధికారులు లేఖలు పంపాలని అలాగే డిప్యూటికేషన్‌పై పని చేస్తున్న వారి జాబితాను తయారు చేసి పూర్తిస్థాయిలో ఈ జిల్లాలోనే పనిచేయువిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వందల సంవత్సరాల ప్రసిద్ధిగాంచిన దేవాలయాలు, కట్టడాలు, స్థలాలను పరిరక్షించుకునే బాధ్యత మనందరిపై వున్నందున నాటి ఇతిహాసాన్ని కాపాడుకునేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయు విధంగా చూడాలన్నారు. గ్రామ, మండల, రెవెన్యూస్థాయి అధికారుల వారి పర్యటనలో భాగంగా వాటిని పరిరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత పురావస్తుశ్శాఖ అధికారులను, డిఆర్ఒను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇసుక అక్రమ రవాణా జరగకుండా ఆపాలని, ఈ విషయంలో కఠినమైన చర్యలు తీసుకునేవిధంగా చూడాలని ఆదేశించారని ఆర్డీఒలు, తహాశీల్దార్లు, సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ సందర్బంగా తుంగభద్ర 19వ గేటు పనులను దిగ్విజయంగా పూర్తి చేసినందుకు సంబంధితశాఖ ఇంజనీర్లకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌డిసి శిరీష, డిపిఇ ప్రభాకర్‌రావు, ఆర్అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిసిహెచ్ఎస్ పాల్ డాక్టర్ రవికుమార్, డిటిసి వీర్రాజు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, సర్వే ఎడి రూప్లానాయక్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజరావు, కలెక్టరేట్ ఏఒ జి.మారుతి, సిపిఒ అశోక్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి ఓబులమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, పశు సంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, హార్టికల్చర్ డిడి ఫిరోజ్‌ఖాన్, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, జిల్లా సైనిక సంక్షేమఅధికారి పి.తిప్పేస్వామి, జిల్లా ఆరోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, డిసిఒ శోభారాణి, వికలాంగుల సంక్షేమశాఖ ఏడి రసూల్, చేనేత జౌళికశాఖ ఏపి అప్పాజీ, మార్కెటింగ్ ఏడి చౌదరి, డిటిడబ్ల్యుఒ రామాంజినేయులు, డిసిఒ కరుణకుమారి, సివిల్ సప్లై డిఎం రమేష్‌రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కళ్యాణి, డిపిఎం ఆనంద్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్‌చంద్ర, డిఆర్‌డిఎ ఏపిడి ఈశ్వరయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సవాళ్ళకు తగట్టు ప్రణాళికలు ఉండాలి

**- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**



ప్రజలనుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్




గోడపత్రికలను విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్

**శ్రీసత్యసాయిజిల్లా , ఆగస్టు 18,ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రతి శాఖ తన బలాలు, బలహీనతలు, వారికి ఉండే అవకాశాలను, సవాళ్ళనుముందుగా గుర్తించి వాటికి తగట్టు ప్రణాళికలు రూపొందించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సూచించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల దినోత్సవం (పిజిఆర్ఎస్) నిర్వహించిన జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, ఇంచార్జ్ డిఆర్ఓ, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లానలుమూలల నుండి విచ్చేసి ప్రజలతో 122 అర్జీలను స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, అధికారులు బాధ్యతతో పని చేసి ప్రజల నుండి విచ్చే వినతులకు తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. జిల్లాలో ఉపాధి అవకాశాలు పెరిగి, ఆదాయంఉత్పత్తి జరిగినప్రజల జీవన ప్రమాణాలు పెరిగాలని, తద్వారి జిల్లా అభివృద్ధి జరిగేలా అన్ని శాఖల అధికారులు 5 యేళ్ళ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వాస్తవంగా చేయగలిగే పనులనే లక్ష్యాలలో చేర్చాలని, గ్రామ స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రణాళికలలో ఉండాలన్నారు. అన్ని శాఖలలోఉత్తమ అభ్యాసాలనుగ ఉర్తించి సాంకేతిక సహాయంతో ఆదాయ మార్గాలు పెంచేలా చూడాలని, మీరు వేసే లక్ష్యాలలో సహేతుకత ఉండాలనిఅన్నారు. అనంతరం జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన గోడపత్రికలను కలెక్టర్ చేతుల మీదుగా విడుదల చేశారు. పర్యాటక ప్రదేశాల యొక్క గొప్ప వారసత్వం మరియు సంస్కృతిని ప్రదర్శించడం, ఆకర్షణీమైన వీడియోరీల్స్‌కు ప్రాపధాన్యత ఇవ్వడం జరిగిందని, పై పోర్టల్ నందు క్యూఆర్ కోడ్ ద్వారా సెప్టెంబర్5 2024 తేదీలోపు మా థీమ్‌కు సరైన వీడియోలు, రీల్స్‌కు గాను మొదటి బహుమతి, రూ.1 లక్ష రెండవ బహుమతి రూ.50 వేలు, మూడవ బహుమతి రూ.25 వేలను ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27వ తేదినజిల్లా కలెక్టం ˆచేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోసంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఆర్‌డిఓ భాగ్యరేఖ పర్యాటక సిబ్బంది కె.ప్రతాప్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు,డ్వామాపిడి విజయప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం చాంద్‌బాషా, పట్టు పరిశ్రమల శాఖ జెడి పద్మవతి, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, సిపిఓ విజయ్కుమార్,డిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి వెంకటరమణ రెడ్డి, ల్యాండ్ సర్వే ఎడి రామకృష్ణ, ఎల్‌డిఎం రమణకుమార్, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్‌రావు, చేనేత, జౌళిశాఖ అధికారి రమేష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ మల్లికార్జునయ్య, డిఎంహెచ్ఓ డా.మంజువాణి, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఖయ్యం, సివిల్ సప్లై అధికారి వంశీకృష్ణారెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ కమీషనర్ అంజయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైకిల్ ఎక్కిన ఏడుగురు వైసిపి కౌన్సిలర్లు

**- కౌన్సిలర్ల వీక్‌నెస్‌ను క్యాష్ చేసుకున్న టిడిపి**

**- మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ కోసమే ఈ ఎత్తుగడ**



ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సమక్షంలో టిడిపిలో చేరుతున్న వైసిపి కౌన్సిలర్లు

**గుంతకల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త**

ఏడుగురు వైసిపి కౌన్సిలర్లు సొంత పార్టీ వీడి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సమక్షంలో ఆలూరులోని ఆయన స్వగృహంలో టిడిపిలో చేరారు. నాగరత్న (వాసు), మాణిక్యమ్మ, మహాలక్ష్మీ, ఆలూరు హర్షియాబేగం, విద్యారాణి, నగేష్, చాముండేశ్వరి టిడిపిలో చేరిన వారిలో వున్నారు. కౌన్సిలర్ల వీక్‌నెస్‌ను క్యాచ్ చేసుకున్నట్లు సమాచారం. కేవలం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ ఏకగ్రీవ ఆమోదం కోసమే వైసిపి కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా వుండగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ మెంబర్‌గా వున్న జిపి తిమ్మారెడ్డి కొన్ని అనివార్యకారణాల వల్ల తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఖాళీ ఏర్పడ్డ స్టాండింగ్ కౌన్సెల్ భర్తీ ఏర్పాటు చేయాల్సి వచ్చింది. కౌన్సెల్ ఎన్నికకు అవసరమైన మెజార్టీ టిడిపికి లేదు. దీంతో మిగిలిన వైసిపి కౌన్సిలర్ల కోసం టిడిపి నాయకులు వేట ప్రారంభించి విజయవంతమయ్యారని చెప్పాలి. ప్రస్తుతం కౌన్సిల్‌లో మొత్తం 37 మంది కౌన్సిలర్లు వున్నారు. ఇందులో తెలుగుదేశం పార్టీకి చెందిన వారు ఏడుగురు, సిపిఐ పార్టీ నుండి ఒకరు వున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు నలుగురు కౌన్సిలర్లు వై.సుధాకర్, ఉడదాల ప్రభాకర్, భాస్కర్‌తో పాటు రవీంద్రకుమార్ టిడిపిలోకి వెళ్లారు. ఒకవేళ సిపిఐ కౌన్సిలర్ టిడిపికి మద్దతు ఇచ్చినా 12 మంది సభ్యుల మద్దతు వుంటుంది. ఇంకా అవసరమనుకుంటే ఎక్స్ అఫిషియో సభ్యులుగా వున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎంపి అంబికా లక్ష్మినారాయణతో కలిపితే టిడిపి సంఖ్య 14కు చేరుతుంది. కౌన్సిల్ ఆమోదానికి మ్యాజిక్ ఫిగర్ 19 మంది అవసరమవుతారు. ఈ లెక్కన ఇంకా ఐదుగురి వైసిపి కౌన్సిలర్ల అవసరం అనివార్యమవుతుంది. దీంతో పలు ప్రయోగాలు ఉపయోగించి స్వచ్ఛందంగా వారే పార్టీలోకి వచ్చేలా చేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

**8 మంది న్యాయవాదులు దరఖాస్తు :** మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్ కోసం దాదాపు 8 మంది న్యాయవాదులు దరఖాస్తు చేసుకుని పోటీలో వున్నట్లు తెలుస్తోంది. టిడిపి తరుపున బిఎస్ కృష్ణారెడ్డి, ఎన్ఎల్ ప్రసాద్, టి.లక్ష్మినారాయణ, ఆర్.బడేసాబ్, ఎస్.వెంకటేశ్వర్లు, హేమాద్రి, స్వతంత్ర అభ్యర్థిగా టి.బాబు, వైసిపి తరుపున సి.గోపాలకృష్ణ పోటీలో వున్నట్లు సమాచారం. ఎన్నికైన వారి పదవీకాలం 3 ఏళ్లతో పాటు 15 వేల రూపాయల గౌరవవేతనం ఇవ్వనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఇదిలా వుండగా టిడిపి న్యాయవాదుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్నట్లు భోగట్టా. దీంతో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఎవరివైపు మొగ్గ చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది.

## అనంతపురం జిల్లాను ప్రశాంతంగా ఉంచడమే లక్ష్యం

**- శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలపై నేరాలు జరుగకుండా చర్యలు తీసుకోవడం, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కృషి**

**- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పట్ల ప్రత్యేక చొరవ.. బేసిక్ పోలీసింగ్‌పై దృష్టి**

**- జిల్లా నూతన ఎస్పీగా పి.జగదీష్ పదవీ బాధ్యతల స్వీకరణ**



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా పి.జగదీష్ ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని తన ఛేంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ప్రభుత్వ ప్రాధాన్యత లలో ఒకటైన బేసిక్ పోలీసింగ్‌లో భాగమైన అంశాలపై దృష్టి పెడతామని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేదిక పట్ల ప్రత్యేక చొరవ చూపి ప్రజలకు మరింత సేవలు అందేలా కార్యచరణ రూపొందిస్తామన్నారు. జిల్లా ప్రశాంతంగా ఉంచేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకారం తీసుకుంటామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తాం. నిష్పక్షపాతంగా, చట్టపరంగా వ్యవహరిస్తామన్నారు. ఎవరైనా విఘాతం కల్గిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని, గంజాయి, సైబర్ నేరాల నియంత్రణలపై చట్టపరమైన గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి అక్రమ రవాణాదారులు, విక్రేతలు, వినియోగదారులను గుర్తించి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణపై దృష్టి సారిస్తాం. క్షేత్రస్థాయిలో మహిళా సమస్యలను గుర్తించి తగు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులపట్ల అనుచితంగా ప్రవర్తించిన వాళ్లకు వాళ్ల యెడల నేరాలకు ప్పాలడిన వాళ్లను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో పని చేస్తున్న హోంగార్డుల నుంచి పోలీసు సిబ్బంది, అధికారులు, వారి కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసులకు అవసరమైన సంక్షేమ చర్యలను తీసుకుంటాం. ప్రజలతో మమేకమైన మెరుగైన సేవలు అందిస్తూ పోలీసుశాఖ పట్ల విశ్వాసాన్ని, ప్రతిష్టను పెంపొందించేంఉదకు కృషి చేస్తామన్నారు.

## ఆడబిడ్డను గౌరవించడం ఇంటి నుంచే ప్రారంభం కావాలి - ఎమ్మెల్యే దగ్గుపాటి







పలువురు మహిళలు ఎమ్మెల్యే దగ్గుపాటికి రాఖీలు కడుతున్న దృశ్యాలు

**అనంతపురం అర్బన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

మహిళలకు సమాజంలో గౌరవం దక్కాలంటే.. ఆడబిడ్డలను ఇంటి నుంచి గౌరవించడం నేర్చుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అర్బన్ టిడిపి కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా సందడి వాతావరణం కనిపించింది. ఎమ్మెల్యే దగ్గుపాటికి రాఖీ కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

కేవలం పార్టీ మహిళలే కాకుండా నగరంలోని వివిధ వర్గాల వారు కూడా తరలివచ్చి ఎమ్మెల్యేకి రాఖీ కట్టారు. దగ్గుపాటి మహిళలందరినీ ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ వారిని ఆశీర్వదించారు. కొంత మంది దివ్యాంగ మహిళలు కూడా కార్యాయలానకిఇ తరలిరావడంతో ఆయన వారి వద్ద వెళ్లి రాఖీ కట్టించుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సోదరీ సోదరుల మధ్య అనురాగాలకు, ఆప్యాయతలకు ప్రతీక రాఖీ పండుగ అన్నారు.

## మడకశిర ఎమ్మెల్యే రాజుకు రాఖీ కట్టిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి





ఎమ్మెల్యే రాజుకు రాఖీ కడుతున్న పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, బహుమతిని అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో**

రాఖీ పండుగను పురస్కరించుకుని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అనంతపురంలోని తన నివాసంలో మడకశిర ఎమ్మెల్యే రాజుకి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో అనుబంధాలకు ప్రథమ ప్రాధాన్యతనిచ్చారని, అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి రాఖీ పౌర్ణమి నిదర్శనంగా నిలుస్తుందని సింధూరరెడ్డి అన్నారు. రక్షాబంధన్ సందర్భంగా పల్లె సింధూరారెడ్డి తనకు రాఖీ కట్టడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాజు అన్నారు. ఎమ్మెల్యే రాజుతోపాటు టిడిపి నాయకులు రాయల్ మురళీ, వెంకటప్ప, టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


మృతి చెందిన శిశువు

## కంపచెట్లలో ఆడశిశువు మృతదేహం లభ్యం

హిందూపురం టౌన్, ఆగష్టు 19 ప్రభాతవార్త

హిందూపురం రూరల్ మండలం సంతేబిదనూరు గ్రామ శివారులోని కంపచెట్లలో సోమవారం ఉదయం ఒక ఆడశిశువు మృతదేహాన్ని కన్న తల్లిదండ్రులు వదిలేసి వెళ్లారు. స్థానికులు గమనించి విషయాన్ని హిందూపురం అప్‌గ్రేడ్ పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అప్‌గ్రేడ్ సిఐ ఆంజనేయులు తెలిపారు.

## గాలికుంటి వ్యాధి నివారణ టీకాలు

బెలుగుప్ప, ఆగష్టు 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పశువైద్యాధికారి డా.రమేష్, గాలికుంటి వ్యాధి నివారణ టీకాలు సోమవారం నుంచి సెప్టెంబర్ 19 వరకు టీకాలు వేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ గాలికుంట వ్యాధులు రావడానికి ముందు నోటిలోనుంచి సొంగ కార్చడం, పండ్లు పుండురావడం, కాళ్ల మధ్యలో గాయాలు కావడం లాంటి లక్షణాలు క లిగి ఉంటాయని, పశువులకు, మేకలకు, గొర్రెలకు ఈ టీకాలు వేసుకోవాలని తెలిపారు. దీనికి నివారణ ఒకటే మార్గమని తెలిపారు. పశువులు సేద్యం చేసే సమయంలో కాళ్ల మ ధ్యలో పుండ్లు రావడం వల్ల మరణాలు కూడా సంభవించే అవకాశం ఉందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ నాలుగు నెలల వయస్సు కగల పశువులకు వేయించ వచ్చని తెలిపారు.

## రాఖీ పండుగ వేడుకలు




బెలుగుప్ప, ఆగష్టు 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీనివాస విద్యానికేతన్, నక్కలపల్లి ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం రోజు రాఖీ పండుగ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ.. అన్న, లేక తమ్ముడికి రక్షక బంధన్‌ను కట్టి వారిని అక్కగాను, చెల్లెలుగాను, తల్లిగాను, మహిళలందరినీ సోదర భావంతో భావించాలని బాలికలకు, బాలురకు తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులు బాల బాలికలకు మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ సేవలో అంతరాయం...

డి.హీరేహాళ్, ఆగష్టు 19 ప్రభాతవార్త:

బిఎస్ఎన్ఎల్ సేవలు అందక నిరవధిక అంతరాయం కలుగుతుండడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. డి.హీరేహాళ్ మండలంలో గత కొంతకాలంగా బిఎస్ఎన్ఎల్ సేవలు అందించడంలో ఎక్సైంజ్ శాఖ సిబ్బంది వినియోగదారులు సమస్యల గురించి పట్టించుకోవడం లేదని ఓబులాపురం మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కోరి మల్లికార్జున ఆవేదన వ్యక్తం చేశారు. బిఎస్ఎన్ఎల్ సేవల అంతరాయంతో ఓటిపిలు రాకపోవడంతో వ్యాపార లావాదేవీలు స్తంభించాయని, సేవలో నిరవధిక అంతరాయం జరుగుతున్న విషయమై ఆ శాఖ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లిన అతిగతి లేదని ఆయన వాపోయారు. టెలిఫోన్ ఎక్సైంజ్ శాఖ అధికారులు సిబ్బంది ఆలసత్వంతో అన్ని ప్రభుత్వ రంగ సంస్థల లావాదేవీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో లబ్దిదారులకు అధికారులు అందించాల్సిన సేవలు సకాలంలో అందించలేకపోతున్నారన్నారు. జియో రీచార్జ్ టాక్‌టైం అధికంగా పెంచడంతో ధరల్లో అధిక వ్యత్యాసం చోటు చేసుకోవడంతో అధిక సంఖ్యలో ఫోన్ వినియోగదారులు బిఎస్ఎన్ఎల్‌కు మారడం జరిగిందని, వినియోగదారులకు అనుగుణంగా సేవలందించడంలో బిఎస్ఎన్ఎల్ వాఖ విఫలమైందని ఆయన చెప్పారు. ఎక్సైంజ్ శాఖ ఉన్న తాధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టి సిబ్బందిని సమకూర్చి వినియోగదారులకు న్యాయం చేయాలని ఆయన విన్నవించారు.

## తహాసీల్దార్‌ను కలిసిన ఆర్‌పిసి నాయకులు

గుమ్మఘట్ట, ఆగష్టు 19 ప్రభాతవార్త:


తహాసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందించిన ఆర్‌సిపి నాయకులు...

మండల కేంద్రంలోని తహాసీల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహాసీల్దార్ శ్రీనివాస్‌ను ఆర్‌సిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండ లంలో ఉన్న రెవెన్యూ సమస్యలను త్వరతిగతిన పరిష్కరించాలని వారు తహాసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిపి నియోజకవర్గం కార్యదర్శి ఆంజినేయులు, నాయకులు నాగరాజు, రామాంజి, పెన్నప్ప, తిప్పేస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని 11.5లక్షల విలువగల ఎరువులు సీజ్ చేసిన అధికారులు...

కణేకల్లు, ఆగష్టు 19 ప్రభాతవార్త:


ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారి శ్రావణ్‌కుమార్

మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామం నందు ఒక ఫర్టిలైజర్ దుకాణంలో అనుమతులు లేకుండా విక్రయిస్తున్న ఎరువులను రూ.11లక్షల 65వేల 117రూపాయలు విలువగల ఎరువులను మండల వ్యవసాయ అధికారి సోమవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏఓ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు బ్రహ్మసముద్రంలో ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో దుకాణాన్ని గోడౌన్‌ని పరిశీలించామన్నారు. అనుమతులు లేని ఎరువులను నిల్వ ఉండడం గుర్తించి అలాగే స్టాక్ బోర్డు స్టాక్ రిజిస్టర్ అమ్మకపు రిజిస్టర్ సరిగా లేనందున వివిధ కంపెనీలకు చెందిన ఎరువులను అమ్మకుండా నిలుపుదల చేశామన్నారు. ఎరువుల దుకాణాదారులకు నోటీసు ఇచ్చామన్నారు. ఈ తనిఖీలు వెలుగు చూసినా తప్పిదాలను 21రోజులు లేనియడల ఎరువుల నియంత్రణ చట్టం కింద శిక్షఅర్హులవుతారని యజమానిని హెచ్చరించామన్నారు. తదుపరి చర్యల కోసం రాయదుర్గం వ్యవసాయ సంయుక్త అధికారులకు నివేదిక అందించామని ఏఓ శ్రావణ్‌కుమార్ తెలిపారు.

## రాఖీ పండుగ భారతీయ సంస్కృతిక సంపదలను, కుటుంబ బంధాలను ప్రతిభింబిస్తుంది..

- మంత్రి సత్యకుమార్ యాదవ్


మంత్రి సత్యకుమార్‌కు రాఖీలు కడుతున్న దృశ్యం

ధర్మవరం రూరల్, ఆగష్టు 19 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా రాఖీ పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందని ర ఆఖీ పండుగ అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమ, స్నేహం, అనురాగాన్ని ప్రతిభింబిస్తుందని ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ తెలిపారు. పట్టణంలోని చెన్నమ శెట్టి నాగభూషణం కళ్యాణ మండపంలో సోమవారం రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు చిన్నారులతోపాటు మహిళలు రాఖీలు కట్టారు. పోటాపోటీగా మంత్రికి పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి తనకు రాఖీ కట్టడంతో మంత్రి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాఖీ కట్టిన ప్రతి మహిళకు మంత్రి తనవంతు బహుమతులను అందజేస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. రాఖీ పండుగ సంస్కృతి అంశాలను ప్రతిభింబిస్తుందని ఇది భారతీయ సాంస్కృతిక సంపదను కుటుంబ బంధాలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండ పోరంబోకు భూ కబ్జాలపై సర్వే చేపట్టాలి

- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్సీ, ఎస్టీ జేఏసీ ప్రజా సంఘాల నేతలు తహశీల్దారుకు వినతి


తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కంబదూరు, ఆగష్టు 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని భీములకుంట రోడ్డు సమీపంలో ఉన్న కొండకు సంబంధించి వందలాది ఎకరాల పోరంబోకు భూములు అక్రమాలకు గురయ్యాయని ఎస్సీ, ఎస్టీ జేఏసీ ప్రజా సంఘాలు మండి పడ్డాయి. వెంటనే ఆ భూములపై సర్వే నిర్వహించాలని సోమవారం కంబదూరు తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎస్సీ, ఎస్టీ జేఏసీ మండల అధ్యక్షులు డాబా రమేష్ ఆధ్వర్యం లో తహశీల్దార్ బాలకిషన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో దొణతిమ్మ, శివ, ప్రసాద్, ప్రతాప్, యల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

కంబదూరు, ఆగష్టు 19 ప్రభాతవార్త


రాఖీలు కడుతున్న చిన్నారులు

మండలం నూతిమడుగులోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలో సోమవారం రాఖీ పౌర్ణమి వేడుకలను కరస్పాండెంట్ గోవర్దన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు సోదరభావంతో తోటి విద్యార్థులకు రాఖీ కట్టి మిఠాయిలు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తె లియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనూష మాట్లాడుతూ.. రక్షాబంధన్ అన్న చెల్లెల మధ్య ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ అకాడమీకి ఇన్‌చార్జ్ మౌనిక, ఇతర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులకు ఘన సన్మానం

- ఎంఈఓ సేవలు మరువలేనివి.. ఉపాధ్యాయ బృందం


ఎంఈఓను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

సోమందేపల్లి, ఆగష్టు 19 ప్రభాతవార్త

ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అధికారులుగా విశిష్ట సేవలు అవార్డు అందుకున్న సోమందేపల్లి మండల విద్యాధికారి ఆంజినేయులు నాయక్, కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్‌రెడ్డిలకు సోమవారం మ ండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలోని ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల బృందం హాజరయ్యారు. దుశ్శాలువాలు, మెమొంటోలు, పూలమాలలు, గిఫ్ట్‌లు అందించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ నాయకులు నాగరాజు మాట్లాడుతూ.. మూడు మండలాలలో పెనుకొండ రొద్దంలకు ఇన్‌చార్జ్‌గా, సోమందేపల్లికి ఎంఈఓ1 ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు. మధుర జ్ఞాపకాలు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంఈఓ సేవలను కొనియాడారు. వీరితోపాటు పెద్ద ఎత్తున సిబ్బంది సైతం పాల్గొన్నారు.

## నీటికుంటలో పడి ఆవుదూడ మృతి

కంబదూరు, ఆగష్టు 19 ప్రభాతవార్త


మృతి చెందిన ఆవుదూడను చూపుతున్న రైతు

నీటి కుంటలో పడి ఆవుదూడ మృతిచెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉ న్నాయి.. కంబదూరు మండలపరిధిలోని కురాకులపల్లి గ్రామంలో గొల్ల నారాయణప కుమారుడైన రామప్పకు చెందిన ఆవుదూడ నీటి కుంట వద్దకు వెళ్లి నీరు త్రాగుతున్న సమయంలో బురదలో ఇరుక్కుని మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. దీంతో రామప్పకు లక్ష ఇరవై వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు మీడియాకు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుకుంటున్నారు.

## పరిటాల శ్రీరామ్‌కు సోదరులకు రాఖీ కట్టిన సోదరి స్నేహలత


పరిటాల శ్రీరామ్‌కు రాఖీలు కడుతున్న సోదరీమణులు



ధర్మవరం రూరల్,ఆగష్టు 19 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం టిడిపి కార్యాలయంలో రాఖీ పౌర్ణమి సందడి కనిపించింది. నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌కు రాఖీ కట్టేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ముందుగా పరిటాల శ్రీరామ్‌తోపాటు ఆయన సోదరుడు పరిటాల సిద్దార్థకు వారి సోదరి స్నేహలత రాఖీ కట్టి ఆశీర్వదించారు. అనంతపురంలోని తమ నివాసంలో రాఖీ కట్టిన సోదరికి ఆశీర్వాదం అందించారు. ఆ తర్వాత శ్రీరామ్ ధర్మవరం పార్టీ కార్యాలయానికి రాగా తెలుగు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీరామ్‌కు రాఖీ కట్టారు. పార్టీ మహిళలే కాకుండా పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు, ఇతర వర్గాల వారు కూడా శ్రీరామ్‌కు రాఖీ కట్టేందుకు పోటీ పడ్డారు. శ్రీరామ్ ప్రతి ఒక్కర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ, తనకన్న చిన్నవయస్సు ఉన్నవారిని ఆశీర్వదించారు. శ్రీరామ్ మాట్లాడు తూ.. అన్న చెల్లెల్ల అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ వేళ ఇంత మంది మహిళల ప్రేమను చూడడం ఆనందంగా ఉందన్నారు.

## శ్రీనివాస కళ్యాణంలో పాల్గొన్న మంత్రి, ఇతర నాయకులు


కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్, పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూధన్ రెడ్డి

ధర్మవరం, ఆగష్టు 19 ప్రభాతవార్త

పట్టణంలోని కాలేజీ గ్రౌండ్‌లో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్‌యాదవ్, మంత్రితోపాటు తెలుగుదేశంపార్టీ ధర్మవరం నియోజకవర్గంఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వహకులు గుర్తి సుధాకర్‌నాయుడు గొర్తి భారతి దంపతులకు తమ అభినందనలు తెలియజేయడంతోపాటు ఇలాంటి మంచి కార్యక్రమాల్లో తమను ఆహ్వానించి పాల్గొనే విధంగాప్రోత్సహించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బిజెపి పార్టీ నాయకులు పార్టీ కార్యక్రమాల నిర్వహకుడు హరీష్, గోపాల్‌రెడ్డి, ఫోటోలతోపాటు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జింక చంద్రశేఖర్, ఓబులేసు, జనసేన పార్టీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌తోపాటు తెలుగుదేశంపార్టీ ప్రముఖులు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపికైన జూటూరు రమణయ్య

ధర్మవరం, ఆగష్టు 19 ప్రభాతవార్త


ప్రమాణ స్వీకారం చేస్తున్న జూటూరు రమణయ్య

పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా జూటూరు రమణయ్య ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఇటీవల పాత సత్రంలో ఆర్య వైశ్యులు సమావేశమై వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎల్లంపల్లి సుదర్శన్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా జూటూరు రమణయ్యను ఎంపిక చేశారు. అధ్యక్ష పదవికి జూటూరు రమణయ్య ఎల్లంపల్లి సుదర్శన్ గుప్తా జయంతి వినోద్‌కుమార్, కర్ణాటక ముకుంద గోపా చంద్ర నామినేషన్లు వేయగా, వారితో ఆర్యవైశ్య సంఘం పెద్దలు తీవ్రమైన చర్యలు జరిపారు. అనంతరం పెద్దలు సూచన మేరకు మిగిలిన వారు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. తదుపరి ఎన్నికైన జూటూరు రమణయ్యను ఎల్లంపల్లి సుదర్శన్ గుప్తాను సభ్యులు సన్మానించారు. ఎన్నికైన వారు మాట్లాడు తూ.. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని, సమస్యల పరిష్కారానికై ఐక్యమత్యంతో ఉంటామని తెలిపారు. ఈ నెల 18వ తేదిన ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు కలవల రాంకుమార్, కలవల మురళీధర్, ఓ.వి.ప్రసాద్, కాకుమాని శ్రీహరి, కోటి లక్ష్మి వెంకటేశ్వర్లు, శ్రీహరి, రేపాకుల సురేష్‌బాబు, రామకృష్ణ, పెనుజూరు నాగరాజు, బండ్లపల్లి రంగనాథ్, మైలవరం సాయినాథ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

పుట్టపర్తి, ఆగష్టు 18, ప్రభాతవార్త


ముత్యాలమ్మకు చెక్కును అందిస్తున్న జిల్లా ఎస్పి వి.రత్న

జిల్లా పోలీస్‌కార్యాలయంనందు ఎఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతి చెందిన కమలాకర్ కుటుంబానికి రూ.75 వేల ఆర్థిక సహాయంను జిల్లా ఎస్పి వి.రత్న అందించారు. జులై 27 2024వ తేదిన కమలాకర్ అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఎస్పి ఛాంబర్‌లో ఆయన సతీమణి ముత్యాలమ్మకు జిల్లా ఎస్పి వి.రత్న విడో ఫండ్ క్రింద రూ.50 వేలు, ఫ్లాగ్ ఫండ్ క్రింద రూ.25 వేల చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, మృతుడి కుటుంబానికి రావాల్సిన ఇతర ఆర్థిక సహాయాన్ని కూడా త్వరలోనే అందిస్తామన్నారు. పోలీస్ శాఖ వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్.విష్ణు, ఎఆర్ డిఎస్పి జడ్ విజయ్‌కుమార్, ఎఓ సుజాత, సూపరింటెండెంట్ సరస్వతి, ఆర్ఐ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

రాయదుర్గం, ఆగష్టు 19 ప్రభాతవార్త:


ఎమ్మెల్యే కాలువకు రాఖీ కడుతున్న చిన్నారులు...

పట్టణంలోని సరస్వతి విద్యా మందిరంలో సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఘనంగా రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా మందిరం అధ్యక్షులు పొరాళ్ల ధనార్జున, ప్రధానాచార్యులు కే.రాజేశ్వరీ, అధ్యక్షతన ఈ రాఖీ పౌర్ణమిని జరుపుకున్నారు. అనంతరం విద్యామందిరంలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. పాతపాటలతో అలరించారు. ఈ వేడుకల సందర్భంగా రుక్షే నాభర్త అలెగ్జాండర్ మరియు పురుషోత్తముడు గురించి వివరించారు. నాకు నీవు రక్ష నేను నీకు రక్ష మన మిద్దరం ఈ దేశానికి రక్ష అనే నినాదంతో స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులుకు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్పకు మరియు పోలీస్‌స్టేషన్, తహాసీల్దార్ కార్యాలయం, వివిధ షాపుల యజమానులకు, స్థానిక వినాయకసర్కిల్‌లో ప్రజలకు రాఖీని విద్యార్థులచే కట్టించి రాఖీ పౌర్ణిమ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి తుకారం, సోమా నీలకంఠ, కోశాధికారి సాంబమూర్తి, ఆచార్యులు కే.చంద్రకళ, ఎం.మహదేవి, తులసి తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం పట్టణంలో సేవకుల సదస్సు

గుమ్మఘట్ట, ఆగష్టు 19 ప్రభాతవార్త:


పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

రాయదుర్గం పట్టణంలో సేవకుల సదస్సు మరియు చిల్డ్రన్ బుక్స్ డిస్ట్రిబ్యూటర్ ప్రోగ్రాం సోమవారం ఘనంగా జరిగింది. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, దేవుడు ఈ లోక మానవాళి పట్ల ప్రేమ శాంతి సమాధానము అనుగ్రహించినాడని, మనం కూడా ఆ మార్గంలో కొనసాగాలని, నశించే ఆత్మల కొరకు ప్రార్థించాలని మరియు ఆ బిడ్డలను ఎత్తి కౌగిలించుకొని వారి మీద చేతులుంచి ఆశీర్వదించాలని, మార్కు 10:16పరిశుద్ధ గ్రంథం ప్రకారం చిన్న పిల్లలను ఆత్మీయ దిశగా నడిపించాలని చిల్డ్రన్ ప్రోగ్రాం డైరెక్టర్ సన్నీ వినోద్ రాజమండ్రి ప్రోత్సాహంతో ఈ ముక్స్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం జరిగింది. మందు-మండించు పరిచర్యలు ద్వారా దైవజనులు రాజ, అకుల నిర్మల్‌కుమార్(వైజాగ్)సహకారంతో సేవలకు సదస్సు జరిగిందని షాలేము ప్రార్థన మందిరం నాయకులు పి.జాన్‌పాల్ తెలిపారు. సేవకులు సంతోషంతో దేవుని ఘనపరిచమైనదని, అన్ని ప్రాంతాల ప్రజలు క్షేమకరంగా ఉండాలని దేవుని దీవెనలు కలుగచేయాలని, దేవుని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవసేవకులు మోషేరాజు, డేవిడ్ పాల్, ఇస్సాకు, కృపనందం, జాన్సన్, మైలరి తదితరులు పాల్గొన్నారు.

## దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

ఆగష్టు 20న ప్రపంచ దోమల నివారణ దినోత్సవం...

రాయదుర్గం రూరల్, ఆగష్టు 19 ప్రభాతవార్త:


జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కార్యదర్శి బిఎం.నాదల్ ఫైల్‌ఫోటో

దోమలు వాటి నుండి సంక్రమించే వ్యాధుల గురించి, వాటిని నిరోధించే మార్గాల గురించి అవగాహన పెంచడానికి ఆగష్టు 20న ప్రపంచ దోమల నివారణ దినోత్సవం జరుపుతున్నారని జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కార్యదర్శి, సామాజిక కార్యకర్త బిఎం.నాదల్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. దోమ కాటు చాలా ప్రమాదకరమైందని, దోమ కాటు ద్వారా వ్యాప్తించే వ్యాధులు మెదడువాపు, మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, టైఫాయిడ్ ఎల్లో ఫీవర్ తదితర వ్యాధులు వ్యాపిస్తాయని, వాటిని తరిమి కొట్టాలంటే పరిసరాల పరిశుభ్రతతోనే సాధ్యమన్నారు. విషజ్వరాల నుండి కాపాడుకోవాలంటే దోమల నివారణకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని, అప్పుడే విషజ్వరాల నుండి కాపాడుకోగలమని తెలిపారు. దోమల నివారణకు కొన్ని జాగ్రత్తలు పాటించాలని, దోమల నిర్మూలనతో పై వ్యాధుల వ్యాప్తిని నివారించవచ్చన్నారు. దోమల నివారణకై అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, నిలువ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని, కాబట్టి నీరు ఎక్కడ నిలువ ఉంచకుండా జాగ్రత్తపడాలని, దోమలు ఇంట్లోకి రాకుండా కిటికీలు, వెంటిలేటర్లకు, నెట్ అమర్చుకోవాలని, దోమలు ఉన్నాయన్నప్పుడు క్రిమి సంహారక మందులు చల్లాలని, దోమతెరలను ఉపయోగించుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కల కుండీలు, పూల కుండీలలో నీళ్లు ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలని, కూలర్లలోని నీటిని ఎప్పటికప్పుడు మారుస్తూ ఉండాలని, వాటిలో నీళ్ల తియడంలో అశ్రద్ధ చేస్తే అన్నింటిలో దోమల వృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా మూతలు పెట్టుకోవాలని ఆయన సూచించారు.

## కొత్తపల్లిలో పొలంబడి


పొలం బడి నిర్వహిస్తున్న అధికారులు...

కణేకల్లు, ఆగష్టు 19 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం నందు బిపిఎ పొలంబడి కార్యక్రమం సోమవారం ఏఓ శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పొలంబడి కార్యక్రమం కొత్తపల్లి గ్రామానికి సంబంధించిన రైతు వన్నారెడ్డి పొలం సర్వే నెంబర్ 773నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ పొలంబడి కార్యక్రమం 3వ వారం పొలంబడి కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ పొలంబడి కార్యక్రమానికి ఎంపిక చేసుకున్న పొలంలో విత్తనం బాగా మొలక ఎత్తడం జరిగిందన్నారు. అలాగే వేరుసాళ్లు, సజ్జలను నాగులు సాళ్లతో వేశామన్నారు. అంతర రక్షక పంటలు వేయడం గమనించామన్నారు. దీనివలన అంత దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది మనోహర్, లాల్‌స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల రక్షణే నా లక్ష్యం.. టూటౌన్ సిఐ రెడ్డప్ప

ధర్మవరం, ఆగష్టు 19 ప్రభాతవార్త


టూ టౌన్ సిఐ రెడ్డప్ప

ధర్మవరం పట్టణంలో శాంతి భద్రతలను నెలకొల్పడం, ప్రజాసమస్యల పరిష్కారాణికై తనవంతు కృషి చేస్తానని టూ టౌన్ సిఐ రెడ్డప్ప తెలిపారు. టూ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో సిఐగా పదవీ బాధ్యతలను స్వీకరించారు. సిఐ రెడ్డప్ప మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అనంతపురం వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి ధర్మవరం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. స్టేషన్‌లో ఉన్న సిబ్బందితో సమన్వయంతో పని చేస్తూ, కేసుల పరిష్కారానికి కృసి చేస్తానని తెలిపారు. అనంతరం టూ టౌన్ పోలీస్‌స్టేషన్ సిబ్బంది నూతన సిఐ రెడ్డప్పకు శుభాకాంక్షలు తెలియజేశారు.

03ATP19_03ATP19.qxd 19-08-2024 PM 11:09 Page 1



# సోదరులకు రాఖీ కట్టిన ఎమ్మెల్యే పరిటాల సునీత

## - తన సోదరులతోపాటు కార్యాలయ సిబ్బందికి రాఖీలు కట్టిన సునీత - అందరికీ ఆశీర్వాదం అందజేసిన సునీత





సోదరుడికి రాఖీ కడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

రాఖీ పౌర్ణమి సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత తన సోదరుడు బాలజీతోపాటు పలువురికి రాఖీ కట్టారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా సునీత సోదరులు ధర్మవరపు బాలాజీ, కిరణ్ కార్యాలయ సిబ్బంది, గన్‌మెన్‌లకు రాఖీ కట్టారు. వారంతా సునీత ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాకు తను నిత్యం రక్షణగా ఉండేది వీరేనన్నారు. ఒక ఎమ్మెల్యేగానే కాకుండా సోదరిగా భావించి ప్రతి క్షణం నా వెంట నడుస్తుంటారన్నారు. రాజకీయాల్లోకి ఇంత ధైర్యంగా నిలబడ్డానంటే ప్రజాభిమానంతో పాటు ఇలాంటి సోదరుల సహకారమేనన్నారు. ప్రతి ఇంట్లో మహిళకు రక్షణగా ఒక సోదరుడు ఉండటం అదృష్టమన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని మహిళలందరికీ రక్షణగా ఉన్నారని సునీత అన్నారు.

# టెక్స్‌టైల్ పార్క్‌ను తిరిగి ప్రారంభించి యువతకు ఉద్యోగవకాశాలు కల్పించండి



మాట్లాడుతున్న జనసేనపార్టీ, బిజేపి నాయకులు

పామిడి, ఆగస్టు 19 ప్రభాతవార్త

గత కొన్నేళ్ళుగా మూతపడ్డ టెక్స్‌టైల్ పార్ క్‌ను తిరిగి ప్రారంభించి యువతకు ఉదో ్యగవకాశాలు కల్పించాలని జనసేనపార్టీ నాయకులు మునగల అనీల్, సూర్యనారాయణ, వడ్డే రాము, షేక్షావలి, రాజు, బిజేపి మహిళా మోర్చ అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు పట్టణంలో సోమవారం సమావేశమైన జనసేనపార్టీ, బిజేపి నాయకులు మాట్లాడుతూ అప్పటి కాంగ్రేష్ ప్రభుత్వంలో టక్స్‌టైల్ పార్క్‌ను ప్రారం భించిన పాలకులు, అధికారులు నిర్లక్ష్యం కారణంగా కొంతకాలానికే మూతప డటం జరిగిందన్నారు. ఇప్పటికీ టెక్స్‌టైల్ పార్క్‌ను తిరిగి ప్రారంభిం చకపోవటంతో అందులోని టైలరింగ్ పరికరాలు చోరీకి గురవుతున్నప్పటికీ సంబందిత అధికారులు పట్టించుకోకపోవటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. ప్రస్తుత నేపద్యంలో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారాన్ని చేపట్టడం ఎక్కడికక్కడ పరిశ్రమలను నెలకొల్పి యువతకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇస్తూ ఉద్యోగావకాశాలను కలి ్పంచటంపై దృష్టిని కేంద్రీకరి ంచటం శుభ పరిణామం అన్నారు. ఇక్కడి ప్రజలు అధికశాతం మంది టైలరిం గ్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అం దువల్ల ప్రభుత్వం మూత పడ్డ పామిడి టెక్స్‌టైల్‌పార్క్‌ను తిరిగి ప్రారంభించాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలియ జేస్తూ ఈవిష యాన్ని సంబందిత మంత్రి, అధికారుల దృష్టికి తీసుకెళ్తా మని వారు వెల్లడించారు.

## వైద్యులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా వైద్యులకు ప్రభుత్వమే రక్షణ కల్పించాలని సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దారుకు వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కలకత్తా ఆర్‌కెబి వైద్య కళాశాల లో వైద్య విద్యార్థినిని అత్యాచారం చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సంఘటనకు పాల్పడిన వారిని వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తరిమెల రామాంజి నేయులు స్వర నాగప్ప, ఓంకార్ రవి, చంద్రనారాయణ, లక్ష్మిరంగయ్య, పెద్దన్న, మునయ్య, కోటి, నాగరాజు, ప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడిసీఏ అండర్-19 అనంతపురం జట్టు సెమీ ఫైనల్ చేరింది - ఏడిసీఏ సెక్రటరీ కె.మధు ఆచారి



అనంతపురం జట్టు

అనంతపురం క్లాక్ టవర్, ఆగస్ట్ 19, ప్రభాతవార్త: ఏసీఏ అండర్-19 ఇంటర్ డిస్ట్రిక్ క్రికెట్ టోర్నమెంట్ గుంటూరు జిల్లాలో మంగళగిరి ఏసీఏ స్టేడియంలో తూర్పు గోదవరి జట్టుపై అనంతపురం జట్టు విజయం సాధించి సెమీ ఫైనల్‌కు చేరింది. అనంతపురం జట్టు తోలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేశారు. తూర్పు గోదావరి జట్టు 51.1 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 181 పరుగులు చేశారు. అనంతపురం రెండో ఇన్నింగ్స్‌లో 72.1 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 336 పరుగులు చేశారు. ప్రశాంత్ 124, వెంకట్‌లోకేష్ 67, హానీష్ 55 పరుగులు చేశారు. తూర్పు గోదావరి జట్టు రెండవ ఇన్సింగ్స్‌లో 44.1 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 171 పరుగులు చేశారు. అనంతపురం జట్టు 189 పరుగుల తేడాతో గెలిచి సెమీ ఫైనల్‌కు అర్హత సాధించింది. కృష్ణ జట్టుతో ఫైనల్ మ్యాచ్ జరుగుతుంది.

# అన్నా చెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



సాకే వీరాంజినేయులకు రాఖీ కడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

అనంతపురం రూరల్, ఆగస్టు19ప్రభాతవార్త:

సోదర, సోదరీమణుల ప్రేమకు ప్రతిరూపంగా జరుపుకునే అపురూపమైన వేడుక రాఖీ పండుగ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ తెలిపారు. సోమవారం రాఖీ పండుగ సందర్భంగా నియోజక వర్గంలో పలువురు టిడిపి నాయకులకు ఆమె రాఖీ కట్టి సోదర, సోదరీమణుల బంధంను తెలియజేశారు. ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజినేయులకు సోదర, సోదరీమణుల ప్రతీక రాఖీ పండుగ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ రాఖీ కట్టి రాఖీ పండుగ శుభా కాంక్షలుతెలియజేశారు. ఈ సందర్భంగా సాకే వీరాంజినేయులు మాట్లా డుతూ నేను ఎంతగానో అభిమానించే ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ నన్ను ఒక తమ్ముడిలా భావించి ప్రతి సంవత్సరం రాఖీ పండుగ రోజు నాకు రాఖీ కట్టడంతో నేను చేసుకున్న అదృష్టంగా భావిస్తూ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన స్కూల్ కమిటీ చైర్మెన్లు

ఆత్మకూరు, ఆగష్టు 11 ప్రభాతవార్త

ఆత్మకూరుకు చెందిన స్కూలు కమిటీ సభ్యుడు మందల బొమ్మయ్య పలువురు నాయకులు ఆదివారం రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే మాజీ మంత్రి పరిటాల సునీతను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషిచేస్తానని, ప్రవేట్ స్కూల్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. స్కూల్ కమిటీ సభ్యులు, చైర్మెన్ల్ పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. చైర్మెన్లుగా ఎన్నికైనా ఆత్మకూరు హైస్కూల్ చైర్మెన్ మందల బొమ్మయ్యను, పలువురు చైర్మెన్లును ఎమ్మెల్యే పరిటాల సునీత సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి ఇన్‌ఛార్జ్ ధర్మవరపు బాలాజీ, హిందూపురం పార్లమెంట్ అదికార ప్రతినిధి శశాంక్ చౌదరి, మండల కన్వీనర్ శ్రీనివాసులు, మండల తెదేపా నాయకులు అక్కులప్ప, అదెప్ప, రాందాసు, సురేంద్ర, కందుల ఓబుళపతి, డీలర్ మల్లన్న, పాపంపల్లి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## అక్కచెల్లెమ్మలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు - జిల్లా వైకాపా నాయకుడు ఆలూరు సాంబశివారెడ్డి





ఆలూరు సాంబశివారెడ్డికి రాఖీలు కడుతున్న తన సోదరీ మణులు

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

రాఖీ పౌర్ణమి సందర్భంగా మహిళలందరికీ జిల్లా వైఎస్ఆర్ సిపి నాయకులు ఆలూరు సాం బశివారెడ్డి శుభాకాంక్షలు తెలిపా రు. సోమవారం ఆలూరు సాంబ శివారెడ్డి సోదరీమణులు అమరా వతి, చంద్రకళలు జిల్లా కేంద్రం లోని ఆయన నివాసంలో ఆయ నకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అక్కచెల్లెమ్మలు సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు, మహిళలు అన్ని రంగాల్లో రానించాలని ఆయన ఆకాంక్షించారు.

## వైకాపా నాయకున్ని పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి



వైసీపీ నాయకున్ని పరామర్శిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని పుట్లూరు మండలంలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడిన వైకాపా నాయకుడు బాలరాజును సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను వైఎస్ఆర్‌సిపి జిల్లా నాయకుడు ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని వైకాపా అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## ఫోక్సో కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్ష రూ.1500 జరిమానా విధింపు




న్యాయ దేవత చిత్రం

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో నాలుగేళ్ల కింద జరిగిన ఫోక్సో కేసులో ఒకరికి 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ. 1500 జరిమానా విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి టి.రాజ్యలక్ష్మి తీర్పు వెలువరించారు. అంతేకాకుండా బాధితురాలికి రూ.1.50 లక్షలు పరిహారంచెల్లించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై అనంతపురం 4వ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఆగస్టు 9వ తేదిన క్రైమ్ నెంబర్ 449/2020, యు /ఎస్ 354(డి), 341, 506 ఐపిసి, సెక్షన్ 7 ఆర్/డబ్ల్యూ 8 ఆఫ్ ఫోక్సో యాక్ట్, కేసు నమోదు చేశారు. అప్పటి ఎస్సై జమాల్ బాషా దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జి షీట్ దాఖలు చేశారు. అన్ని కోణాల్లో ఈ కేసు సమగ్రంగా విచారించి జడ్పి నింధితుడు గుడిమల్ల వినోద్‌కుమార్ అలియాజ్ మంగళ వినోద్‌కి 3 సంవత్సరాలు జైలు శిక్ష రూ.1500 జరిమానా విధించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సత్యనారాయణరెడ్డి

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని లోలూరు క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్యనారాయణరెడ్డి మృతి చెందాడు. స్థానికుల వివరాల మేరకు పామిడి మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణరెడ్డి ద్విచక్ర వాహనంలో వెళ్తున్న అతనిని లోలూరు క్రాస్ వద్ద ఐచర్ ఢీ కొట్టడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

# కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి హామీ పనులను చేపట్టాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 19 ప్రభాతవార్త

కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా ఉపాధి హామీ పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై డ్వామా పిడి, ఎంపిడిఒలు, ఎపిడిలు, ఎపిఎంలు, తదితరులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ కింద భారీ ఎత్తున ఉపాధి పనులు చేపట్టాలని, అర్హత కలిగిన ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద పండ్ల తోటల పెంపకానికి సంబంధించి 7,200 ఎకరాల లక్ష్యాన్ని కేటాయించడం జరిగిందని, ఇది ఎంతో ముఖ్యమైందని కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేం దుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ కింద పొలం గెట్ల మీద చెట్లు నాటే కార్యక్రమం వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో అర్హత కలిగిన రైతులకు పశువులు, గొర్రెల సెంటర్లను మంజూరు చేయాలని, వెంటనే నిర్మాణం కూడా చేసేలా చూడాలన్నారు. సిసి రోడ్లు, సిసి డ్రైన్లు, సిసి రోడ్లు ఎక్కడ అవసరమైతే అక్కడ గుర్తించి వాటికి సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలన్నారు. 23వతేదీన జిల్లా వ్యాప్తంగా వున్న 577 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను పంచాయతీ సెక్రటరీ, సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసు కుని పక్కా ప్రణాళికతో గ్రామసభలను విజయవంతం చేయాలని ఆదేశి ంచారు. ప్రతి నెలా 25వతేదీన నెలకు ఒకసారి మండల ప్రత్యేక అధికా రులతో హౌసింగ్, సివిల్ సప్లై, పెన్షన్స్, ఉపాధి హామీ కింద సన్నద్ధత సమా వేశాలను నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నా రు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి, జెడ్‌పి సిఇ ఒ ఓబులమ్మ, వ్యవసాయశాఖ జెడి ఉమా మహే శ్వరమ్మ, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్ర మణ్యం, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, పిఆర్ ఎస్ఇ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోండి - డాక్టర్ నల్లపటి తిరుపతినాయుడు వెల్లడి



డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు.

పామిడి, ఆగస్టు 19 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో మంగళవారం నిర్వహి స్తున్న ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు సోమవారం 'ప్రభాత వార్త' ద్వార ప్రజలకు పిలుపునిచ్చారు. కంటిచూపు మందగించిన వారికి బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించి వైద్యసేవల అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేస్తారని అవసరమైన పక్షంలో ఆపరేషన్లకు రెఫర్ చేసి ఆసుపత్రి నిర్వాహకులే ప్రత్యేక బస్సుల్లో బెంగుళూరుకు తీసుకెళ్ళి ఆపరేషన్ల అనంతరం తిరిగి వారి గమ్యస్థానాలకు చేర్చటం జరుగుతుందన్నారు. వైద్యశిభిరానికి హాజరయ్యే వారంతా ఆధార్‌కార్డు ప్రతులు, రెండు పాస్‌పోర్టుసైజ్ ఫోటోలు తీసుకుని రావాలని తెలియజేస్తూ పామిడి పరిసర ప్రాంతాల ప్రజలంతా ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు కోరారు.

## డా.ఎన్‌టిఆర్ వైద్యసేవకు సంబంధించిన కాల్ సెంటర్‌కు ఫోన్ చేయవచ్చు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 19 ప్రభాతవార్త

డా.ఎన్‌టిఆర్ వైద్యసేవకు సంబంధించి ఏ విధమైన సమాచారం కోసమైన, ఫిర్యాదుల నిమిత్తం కాల్ సెంటర్‌కి ఫోన్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. జిల్లా డా. ఎన్‌టిఆర్ వైద్యసేవ కో-ఆర్డినేటర్ కార్యాల య ంలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ 08554 -247 266, స్టేట్ కాల్ సెంటర్ 104కు ఫోన్ చేసి ఏ విధమైన సమాచారం కోసమైనా, ఫిర్యా దుల నిమిత్తం ఫోన్ చేయవచ్చన్నారు. అంతేకాకుండా ఆయా సచివాలయాల్లోని ఏఎన్ఎంలను సంప్రదిం చి ఏ నెట్ వర్క్ ఆసు పత్రుల్లో డా.ఎన్ టిఆర్ సేవ పథకం సౌకర్యం వుంది, ఆసుపత్రుల్లో ఏ స్పెషలిస్ట్ వైద్యసేవలు అందుబా టులో వున్నది తెలు సుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని లబ్దిదారులు సద్విని యోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## జిల్లా పోలీసు కార్యాలయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 81 పిటీషన్లు - జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పిటీషన్లు స్వీకరించిన అదనపుఎస్పీలు



ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు ఎస్పీలు

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి 81 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీలు ఆర్ విజయ్‌భాస్క ర్‌రెడ్డి, జి.రామకృష్ణలు ప్రజల నుంచి పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరిగతిన నాణ్యతగా పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో రక్షాబంధన్ వేడుకలు



రాఖీ పౌర్ణమి నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో పాఠశాల డైరెక్టర్లు సి.కరుణాకర్ బాబు, ఎంపి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిలావణ్య రామ్ పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ..ముందుగా అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తె లియజేశారు. ప్రతి సంవత్సరం శ్రావణమాస పౌర్ణమి నాడు ఈ పండుగ జరుపుకోవడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అంతేకాకుండా అన్నాచెల్లెళ్ల ప్రేమకు నిదర్శనంగా ఈ రాఖీని కట్టడం జరుగుతుందని చెప్పారు.

## చిరంజీవి పాటల సంగీత విభావరి



సుగుమంచి సురేష్‌బాబు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త

స్తానిక అనంతపురం కల్బ్‌లో మానవతా మూర్తి పద్మవిభూషణ చిరంజీవి 69వ జన్మదినోత్సవం సందర్భంగా చిరంజీవి పాటల సంగీత విభావరిని ఏర్పాటు చేశామని పద్మశ్రీ ఘంటసాల సంగీత కళాభారతి అధ్యక్షులు సుగుమంచి సురేష్‌బాబు ప్రధాన కార్యదర్శి వి.మారుతీ ప్రసాద్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక అనంతపురంక్లబ్‌లో ఈ నెల 20న మంగళవారం సాయంత్రం 5:30 గంటలకు విభావరి ప్రారంభమగునని కావున నరగంలోని చిరంజీవి అభిమానులు, సంగీత ప్రియులు, కళాకారులు, కళ్ళాభిమానులు, నగర పుర ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## స్టీరింగ్ కట్ అవడంతో 16 మందికి గాయాలు - పరామర్శించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న మంత్రి

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా కనగానపల్లి మండలం మామిళపల్లి దారిలో బొలెరా వాహనానికి స్టీరింగ్ కట్టయి 16 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, వెంటనే స్పందించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలంటూ డాక్టర్లు, డీఎంహెచ్‌ఓకి ఆదేశాలు జారీ చేశారు.

## జిల్లాస్థాయి యోగా పోటీలు

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

యోగాసన స్పోర్ట్స్ అసోషియేషన్ అనంతపురం ఆధ్వర్యంలో ఆగస్టు 25న ఉదయం 8 గంటల నుంచి యోగాసన పోటీలు వివేకానంద భవన్ నియర్ చర్చి స్కూల్ రెవెన్యూ కాలనీ అనంతపురంలో నిర్వహించబడునని అసోషియే షన్ పాట్రన్ రవికాంత్ రమణ, అధ్యక్షులు ఎం.రాజాశేఖర్‌రెడ్డి, కార్యదర్శి మారుతి ప్రసాద్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. 10 నుంచి 14 వయస్సు (సబ్ జూనియర్స్) 14 నుంచి 18 వయస్సు (జూనియర్స్), 18 నుంచి 28 వయస్సు వరకు (సీనియర్స్), వీరికి ట్రెడిషనల్ యోగా, ఆర్టిస్ట్ సోలో, ఆర్టిస్ట్ పెయిర్, రిథమిక్ ఫెయిర్ మొదలగు విభాగంలో పోటీలు జరుగును. 28 నుంచి 35 వయస్సు 35 నుంచి 45 వయస్సు, 45 నుంచి 55 వరకు ట్రెడిషనల్ విభాగంలో మాత్రమే పోటీలు నిర్వహించబడును. ఈ అవకాశమును విదవ్యార్థిని విద్యార్థులు, స్త్రీ, పురుషులు ఆసక్తి కలిగిన వారు పాల్గొన వచ్చు. ఈ జిల్లా పోటీలలో గెలుపొందినవారు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనవచ్చు. మరిన్ని వివరాలకు తారక రామయ్య 93939 38447ను సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను సంప్రదించి యుద్ధ ప్రాతిపాదికన వంతెనను నిర్మిస్తాం - అనుంపల్లి-ఇమాంపురం మద్య కూలిన వంతెనను పరిశీలిస్తున్న టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్



కూలిన వంతెనను పరిశీలిస్తున్న టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్

పామిడి, ఆగస్టు 19 ప్రభాతవార్త

అనుంపల్లి-ఇమాంపురం గ్రామాల మద్య కూలిన వంతెనను గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను సంప్రదించి యుద్దప్రాతిపదికన నిర్మాణం చేపడుతామని టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ పేర్కొన్నారు. మండలంలో గత కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనుంపల్లి-ఇమాంపురం గ్రామాలకు రాకపోకలు కొనసాగించే వంతెన కూలిపోవటంతో సోమవారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పార్టీ నేత ఆర్.ఆర్. రమేష్ పరిశీలించారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను సంప్రదించి వంతెనను యుద్దప్రాతిపదికన నిర్మించేదుకు అవసరమైన నిధులను విడుదల చేయిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూనే వారి సంక్షేమానికి పాటుపడుతామని ఆర్.ఆర్.రమేష్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు భాస్కర్‌యాదవ్, కాయల మహేష్, ఆవుల శివ తదితరులు పాల్గొన్నారు.

# విశేష హోమంలో పాల్గొన్న రఘువీరారెడ్డి



హోమంలో పాల్గొన్న రఘువీరారెడ్డి

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

నీలకంఠాపురం దేవస్థానములో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆలయ ఆవరణంలో ఉన్న యాగశాలలో విశేష హోమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎన్.రఘువీరారెడ్డి దంపతులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తుంగభద్ర జలాషయంలో ఏర్పాటు చేసిన స్టాప్ లాగ్ గేటును పరిశీలించిన ఎమ్మెల్యేలు

## - హెలిమెంట్స్ అమరిక ఇంజనీరింగ్‌ల అద్భుతం... ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, ఆగస్టు 19 ప్రభాతవార్త:

కర్ణాటక రాష్ట్రంలో ఆంధ్ర, కర్ణాటక సాగు,తాగునీటి వరప్రదాయిని అయిన తుంగభద్ర జలాషయంలో గతంలో 19వ నెంబర్ గేటు కొట్టుకు పోవడంతో ఆ స్థానంలో స్టాప్ లాగ్ గేటును అధికారులు నియమించ ́డంతో సోమవారం రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబులు పరిశీలించారు. అనంతరం అక్కడి ఇంజనీర్లతో వారు మాట్లాడి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ వారం రోజుల పాటు రైతులను, రెండు రాష్ట్రాల ప్రజా ప్రతినిధులను నిద్రలేకుండా చేసిన తుంగభద్ర రిజర్వాయర్ 19వ గేటు కొట్టుకుపోయిన సంఘటన అందరికి తెలుసన్నారు. ట్రస్ట్ గేట్ల నైపుణ్యం ఉన్న కన్నయ్యనాయుడు ఆపద్బాందవుడిలా వచ్చి అహోరాత్రాలు ఇంజనీర్లు, నిపుణులతో కలిసి వారం తిరగ కుండానే గేటు స్థానంలో అమర్చ డం, ఒక్కరోజులోనే నాలుగు ఎలిమెన్స్ అమరికలు పూర్తిచేయడంతో దాదా పు 75టిఎంసిల నీటిని తుంగభద్ర జలాషయంలో చూడగలు గుతున్నా మన్నారు.

43టిఎంసిల స్థాయికి నీటి నిలువ పడిపోయి ఈ సీజన్‌లో పం టలు వస్తాయో రావో అని తీవ్ర ఆందోళన రైతుల్లో నెలకొం దన్నారు. తీవ్ర మైన ప్రవాహ వేగంలో హెలిమెంట్స్ అమరిక ఇంజనీరింగ్‌ల అద్భుత ́మ న్నారు. ఇలాంటి అద్భుతాన్ని సృష్టించిన ఇంజనీర్లకు, కన్నయ్య నాయు డికి మాతో పాటు ఆయకట్టు రైతులందరూ రుణపడి ఉంటారన్నారు. 75టి ఎం సిల నీరు తుంగభద్ర జలా షయంలో నిలువ ఉందని, దాదాపు 30టిఎంసిల నీటిని ఆదా చేయడంతో పాటు వచ్చే నీటిని నిలువ చేసుకో వడానికి 100టిఎంపిల సామ ర్థ్యంతో నిలవ చేసుకోవడానికి ఆస్కా రం ఉందన్నారు. త్వరలో తు ంగభద్ర రిజర్వాయర్ పూర్తి నిండుతుందని ఆశిస్తున్నామన్నారు.



తుంగభద్ర డ్యాంలో స్టాప్ లాగ్ గేటును పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు కాలవ, అమిలినేని

ఈ ఏడాది రైతులకు పంటలు పండిచు కోవడానికి గానీ, అనంతపురం జిల్లాకు తాగునీరు అందించడానికి ఎలాంటి అడ్డంకులు ఉండవని ఆయన ప్రగాడంగా నమ్ముతున్నట్లు తెలిపారు. ఈ ఉపద్రవం సంభవించిన తక్షణం కన్నయ య్యనాయుడిని అప్రమత్తం చేసి ఇక్కడికి పంపించి ఈ అద్భుతాన్ని సాధిం చడానికి చొరవ చూపిన ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, మంత్రులు నిమ్మల రామానా యుడు, పయ్యావుల కేశవ్, కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్దరా మయ్య స్వయంగా తుంగభద్ర జలా శయంకు వచ్చిపరిశీలనలు చేయడం, రెండు రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో నింపునల రికార్డు స్థాయిలో నీటిని నిలువ చేసినందుకు రైతుల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకుందాం

## - శాంతి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఆగస్టు 19 ప్రభాతవార్త

వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించి పండుగను భక్తి శ్రద్ధలతో పాటు ఉత్సాహంగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకుందామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆర్డిఓ కాన్ఫరెన్స్ హాల్‌లో కదిరి ఆర్డిఓ వంశీకృష్ణ, డిఎస్‌పి శ్రీలత ఆధ్వర్య ంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌తోపాటు పలువురు పట్టణ ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీల నాయ కులు హాజరయ్యారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మా ట్లాడుతూ.. వినాయక విగ్రహాలు ఊరేగింపు అంటే ముఖ్యంగా యువత సంతో సంగా ఉంటారన్నారు. యువత నిబంధ నలు పాటించి కోపతాపాలకు తావులేకుండా ఉత్సవంలో పాల్గొనాలన్నారు. ఊరికి మంచి జరిగే నిర్ణయం కాబట్టి అందరూ సహకరించాలని చెప్పారు. గతంలో ఉ త్సవాలు సంతోషంగా జరుగుతుంటే గొడవలు సృష్టించే వారిని వాటన్ని ంటినీ తాము ఎదుర్కొని నిర్వహించా మన్నారు. ప్రస్తుతం అలాంటి వాటికి చెక్‌పెట్టి శాంతియుతంగా నిర్వహిస్తామన్నారు. ఈ నెల 25తేది నాటికి విద్యుత్ తీగలు విగ్రహాలు కానీ, ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్స వాలకు సైతం ఆటంకం కలగకుండా అండర్ విద్యుత్తు లైన్ ఏర్పాటు చేసి, విద్యుత్ కోతలను కూడా లేకుండా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి కర్నూల్ నిజాంవలి, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి, ముస్లిం మత పెద్ద మౌలా నా సమీవుల్లా, విద్యుత్ శాఖ ఏడి షాజహాన్, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి, తహశీల్దారు మురళీకృష్ణ, ఉత్స వ కమిటీ అధ్యక్షులు నాగేంద్రతోపాటు పలు శాఖ అధికారులు, ప్రతిని ధులు, ముస్లిం పెద్దలు, పట్టణ ప్రముఖులు, మండ పాల నిర్వహకులు, సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



హాజరైన రాజకీయ పార్టీ నాయకులు, పట్టణ ప్రముఖులు

# భూసేకరణలో ఎలాంటి జాప్యం ఉండరాదు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 19 ప్రభాతవార్త

వివిధ జాతీయరహదారులు, పవర్‌గ్రిడ్, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణలో ఎలాంటి జాప్యం వుండరాదని ప్రత్యేక శ్రద్ధ పెట్టి భూసేకరణ వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ జాతీయ రహదారులు, పవర్‌గ్రిడ్, రైల్వే, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌హెచ్-544డి, ఎన్‌హెచ్-67, ఎన్‌హెచ్-42, పవర్‌గ్రిడ్, సోలా ర్ పవర్‌కార్పోరేషన్ లిమిటెడ్, రైల్వేకి సంబంధించి వివిధ ప్రాజెక్టులు, ఏపిఐఐసి, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను త్వరిత గతిన చేపట్టాలన్నారు. ఆయా ప్రాజెక్టుల కింద అవసరమైన చోట్ల వారం రోజుల లోపల గ్రామసభలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఆర్డీఓ లు, తహశీల్దార్లకు సూచించారు. అటవీపరిధిలో జాతీయ రహదారుల పనుల్లో చెట్లను తొలగించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భూసేకరణ కిం ద భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించేలా చూడాల న్నారు. ఆయా శాఖల అధికారుల మధ్య సమన్వయం వుండాలని, భూసేక రణ సజావుగా నిర్వహించాల న్నారు. కోర్టు కేసులు వుంటే పరిష్కరి ంచేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. ఆయా ప్రాజెక్టులకు భూసేకర ణకు సంబంధించి సమయం పడుతోందని త్వరిత ́గతిన భూసేకరణ పూర్తి చేసేం దుకు ప్రత్యేక దృష్టి సారించా లని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ జి.రామ కృష్ణారెడ్డి, నేషనల్ హైవే డిఇ రామచంద్రారెడ్డి, ఏపిఎస్ పిడిసి ఎల్ ఎస్‌ఇ సంపత్‌కుమార్, ఎడి వివేకానందస్వామి, సర్వే ఏడి రూప్లానాయక్, ఆర్డీఓ కార్యాలయం డిఏఓ విజయలక్ష్మి, తహ శీల్దార్ పుణ్యవతి, ట్రాన్స్‌కో ఇఇ శ్రీధర్, కలెక్టరేట్ జి-సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నేషనల్ హైవే టెక్నికల్ మేనేజర్ మురళి, అసిస్టెంట్ టెక్నికల్ మేనేజర్ సాయికృష్ణ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా నిత్యం అప్రమత్తంగా ఉండండి

## - జిల్లాలోని డిఎస్పీలతో నూతన ఎస్పీ ప్రత్యేక సమావేశం - జిల్లా భౌగోళిక, తాజా పరిస్థితులపై ఎస్పీ సమీక్ష



సమావేశాన్ని నిర్వహిస్తున్న నూతన ఎస్పీ జగదీష్



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పీ

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా నిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశిం చారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిగా జిల్లాలోని డిఎస్పీతో ఎస్పీ డిపిఓ లోని తన ఛేంబర్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా, జిల్లాలోని తాజా పరిస్థితు లను సమీక్షించారు. నేరాల నియం త్రణ, ట్రాఫిక్ క్రమబ ద్ధీకరణ, ప్రజల్లో భరోసా కల్గించడంలో దోహదం చేసే బేసిక్ పోలిం గ్‌ను మెరుగు పరుచుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, డిఎస్పీలు టివివి.ప్రతాప్, రవికుమార్, జనార్ధన్ నాయుడు, శివభాస్కర్‌రెడ్డి, బివి.శివారెడ్డి, మునిరాజ (ఏఆర్) పాల్గొన్నారు.

# కుటుంబ బంధాలను కాపాడేది రక్షా బంధన్

## - మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, ఆగస్టు 19 ప్రభాతవార్త

కుటుంబ బంధాలను కాపాడేది రక్షాబంధన్ అని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని వైసీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి ఆధ్వర్యంలో పలువురు మహిళా నేతలు అనంత వెంకటరామిరెడ్డిని రాఖీలు కట్టి ఆశీస్సు లు పొందారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకరటామిరెడ్డి మాట్లాడుతూ.. అన్నా చెల్లి, అక్కా తమ్ముళ్ల మధ్య రక్త సంబంధాన్ని రక్షాబంధన్ కాపాడుతుంద న్నారు. మహిళలపై ఈ మధ్యకాలంలో అఘాయిత్యాలు రోజురోజుకు పెరు గుతున్నాయని, వాటిని అరికట్టాలన్నారు. అక్కా చెల్లెళ్లకు దేవుడి దీవె నలు అన్ని వేళలా అండగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మహిళా నేతలు రాఖీలు కట్టి ఆశీస్సు లు పొందారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మహి ళా విభాగం నాయకురాళ్లు సుజాతా, మునీరాబేగం, భారతి, శోభ, అంజలి, శోభారాణి, ప్రసన్న, అబిదా, నారాయణమ్మ, పద్మ, పార్వతి, భానుమతి, జయ మ్మ, లీలా, చంద్ర కళ తదిత రులు పాల్గొన్నారు. అదే విధ ంగా డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, రాజీవ్ కాలనీ సర్పంచు ఆశాబీ మహిళ విభాగ నగరాధ్య క్షురాలు కృష్ణవేణితోపాటు పలు వురు మహిళలు, బ్రహ్మకుమారిలు తదితరులు కూడా అనంత వెంకటరామిరెడ్డికి రాఖీలు కట్టి ఆశీస్సు లు పొందారు.



అనంత వెంకటరామిరెడ్డికి రాఖీలు కడుతున్న మహిళ నేతలు

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన జిల్లా ఎస్‌పి



జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందచేస్తున్న నూతన ఎస్‌పి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 19 ప్రభాతవార్త

అనంతపురంలోని జిల్లా కలెక్టరేట్ చాంబర్‌లో సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌ను జిల్లా నూతన ఎస్‌పి పి.జగదీష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా జిల్లాలో లా అండ్ ఆర్డర్ పరిష్కరించే విధంగా చూడాలని కలెక్టర్ ఎస్‌పికి సూచనలు ఇచ్చారు.

# పోలీస్ ప్రజాఫిర్యాదుల వేదికలో 25 అర్జీలు





ప్రజల సమస్యలు అడిగి తెలుసు కుంటున్న జిల్లా ఎస్‌పి వి.రత్న

పుట్టపర్తి, ఆగస్టు 18,ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ కార్యాలయం నందు సోమ వారం జిల్లా ఎస్‌పి వి.రత్న ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాఫి ర్యాదుల పరిష్కార వేదికలో ప్రజలనుండి 25 ఫిర్యాదులు అందాయి. ప్రజ ల ఫిర్యాదులను సావధానంగా విన్న ఎస్‌పి సంబంధిత అధికారులతో స్వ యం గామాట్లాడి వెంటనే పరిశీలిం చిచట్టపరిధిలో ఉన్నవాటికి తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఫిర్యాదులు మళ్ళీ పునరావృతం కాకుం డాచూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పితో పాటు అద నపు ఎస్‌పి ఎన్.విష్ణు, దిశా డిఎస్‌పి శ్రీనివాసరావు, డిసిఆర్‌బి, డిటిఆర్‌సి సిఐలు శ్రీనివాసులు, సతీష్, ఎస్‌బి ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనంతపురం మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు కేటాయించండి

## - అగ్రి మార్కెటింగ్ డైరెక్టర్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి

## - మార్కెటింగ్ డైరెక్టర్ విజయసునీతతో కలిసి యార్డును పరిశీలన

అనంతపురం అర్బన్, ఆగస్టు 19 ప్రభాతవార్త

అనంతపురం మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలని రాష్ట్ర అగ్రి మార్కెటింగ్ డైరెక్టర్, రైతు బజార్ సిఈఓకి విజయ సునీతకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతపురంజిల్లా పర్యటనకు వచ్చిన ఆమెను అగ్రి మార్కెటింగ్ ఏడి కార్యాలయంలో కలిసి స్వాగతం పలికారు. అనంతరం డైరెక్టర్ విజయ సునీతతో కలిసి మార్కెట్ యార్డును పరిశీలించారు. మార్కెట్‌లో పలు విభాగాల వద్ద జరుగుతున్న వ్యాపారం గురించి వ్యపారులను అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యంగా చీనీ మార్కెట్, అలాగే పశువుల సంత గురించి ఆరా తీశారు. రైతుల నుంచి ఎంత మేర వసూళ్లు చేస్తున్నారు. ఆదాయ వ్యయాల గురించి తెలుసుకున్నారు. అనంతపురం మార్కెట్ యార్డు అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే నెలకొన్న పలు సమస్యలను డైరెక్టర్ విజయ్ సునీత దృష్టికి తీసుకెళ్లారు. దీంతో డైరెక్టర్ సునీత అనుకూల ంగా స్పంది ంచినట్లు తెలియజే శారు.



అగ్రి మార్కెటింగ్ డైరెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న ఎమ్మెల్యే

# మంత్రికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన డిఎం అండ్ హెచ్‌ఓ



రాఖీని కడుతున్న డిఎం అండ్ హెచ్‌ఓ ఈబి దేవి

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి

రాఖీ పౌర్ణమిసందర్భంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాద వ్‌ని అనంతపురం డిఎం అం డ్ హెచ్‌ఓ డా.ఈబి దేవి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగన్వాడీ టీచర్ నిర్మలమ్మను అభినందించిన జిల్లా కలెక్టర్



అంగన్వాడీ టీచర్ నిర్మలమ్మను అభినందిస్తున్న జిల్లా కలెక్టర్

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఢిల్లీలో జరిగిన ఉత్సవాలకు అనంతపురం జిల్లా నుంచి ఎంపికై హాజరై వచ్చిన అంగన్వాడీ టీచర్ జి.నిర్మలమ్మకు అనంతపురం జిల్లా రెవెన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అభినందించడం జరిగింది. శాలువా, మెమెంటోతో సత్కరించ డంజ రిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వి.వినూత్న, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీదేవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట కత్తితో గొంతు కోసుకున్న రైతు

రాయదుర్గం, ఆగస్టు 19 ప్రభాతవార్త:

బొమ్మనహాళ్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఓ రైతు కత్తితో గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన సోమ వారం సంఘటన వెలుగులోకి వచ్చింది. అప్రమత్తమైన రెవెన్యూ మరి యు పోలీసు అధికారులు ఆ రైతుని బొమ్మనహాళ్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్సలు అనంతరం మెరుగైన వైద్యం కోసం 108లో బళ్లారి విమ్స్‌కు తరలిచారు. బాధితులు తెలిపిన మరిన్ని వివరాల మేరకు బొమ్మనహాళ్ మండలంలోని తారకాపురం గ్రామానికి బాధిత రైతు సుం కన్నకు కల్లుదేవనహళ్లి గ్రామ పొలంలో 63సి2ఏ3 సరేన్వ నెంబర్లో 6.68 ఎకరాల భూమిని తన తండ్రి లింగప్ప 1974లో కొనుగోలు చేశాడని పేర్కొ న్నారు. అందులో తన 2.50ఎకరాల పొలం ఖబ్జాకు గురైందని రైతు ఆరోపి ంచాడు. ఉరవకొండ మండలంలోని విడపనకల్లు మండల పాల్తూరు గ్రామా నికి చెందిన శాంతమూర్తి వ్యక్తి 1ఎకరా, బొమ్మనహాళ్ మండలంలోని గోవింద వాడ గ్రామానికి చెందిన నరసింహులు అనే రైతు 1.50ఎకరాల చొప్పున వారి పేరుపై పాస్‌బుక్ చేయించుకుని సర్వ హక్కులు పొందుతున్నట్లు తెలి పాడు. 15ఏళ్లుగా రెవెన్యూ అధికారులు చుట్టూ తిరిగిన పట్టిం చుకోవడం లేదని, దీనిపై విరక్తి చెంది ఈ దారుణానికి పాల్పడ్డానని బాధితుడు వాపో యాడు. సోమవారం బొమ్మన హాళ్ తహసీల్దార్ కార్యాలయానికి వచేటప్పు డు తన వవెంట తెచ్చుకున్న కూరగా యల కత్తితో కార్యాలయం ఆవర ణంలోని గొంతు కోసుకున్నాడ న్నారు. దీంతో రెవెన్యూ సిబ్బంది, స్థాని కులు వెంటనే బొమ్మనహాళ్ ఆసుపత్రికి తర లించారు. ఈ విషయం తెలుసు కున్న బొమ్మనహాళ్ ఎస్సై హనుమంతరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఆ రైతుకు ఆసు పత్రిలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 వాహనంలో బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ విషయంపై బొమ్మనహాళ్ తహసీల్దార్ మునివేలును వివరణ కోరగా సుంకన్న అనే రైతు కార్యాలయంలోకి రాలేదని బయటే గొంతు కోసుకున్నట్లు మా సిబ్బంది నాకు తెలిపారన్నారు. అయితే 63సి2 ఏ3 సర్వే నెంబర్లు 1ఎకరాకు మాత్రమే ఇతరులకు పాస్‌బుక్‌లో నమోదైనట్లు ఉందన్నారు. ఈ విషయంపై సుంకన్ననే హైకోర్టుకు వెళ్లినట్లు ఇది కోర్టులో ఉందన్నారు.



గొంతుకోసుకున్న రైతును ఆసుపత్రికి తరలిస్తున్న పోలీసులు

# ఎమ్మెల్యే దగ్గుపాటిని మార్యద పూర్వకంగా కలిసిన టూ టౌన్ సిఐ శ్రీకాంత్

## - శాంతి భద్రతల విషయంలో రాజీ లేకుండా పని చేయాలని సూచన

అనంతపురం అర్బన్, ఆగస్టు 19 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను 2వ పట్టణ నూతన సిఐ శ్రీకాంత్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న సిఐ క్రాంతికు మార్ బదిలీపై వెళ్లగా, ఆ స్థానంలోకి శ్రీకా ంత్ యాదవ్ వచ్చా రు. బాధ్యతలు చేపట్టిన తర్వాత సోమవారం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ని కలిశారు. టూ టౌన్‌పరిధిలోని పలు అంశాల గురించి ఎమ్మెల్యే చర్చించారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడవద్దని, ఇందులో పార్టీలు ఎక్కడా చూడాల్సిన పని లేదన్నారు. ఎవరైనా పార్టీ పేరు కానీ,నా పేరు చెప్పి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించవద్దన్నారు. సామాన్య ప్రజలకు న్యాయం జరగడమే తనకు ముఖ్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేస్తున్న టూ టౌన్ సిఐ శ్రీకాంత్

# జిల్లాఎ స్పీని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా పోలీసు అధికారుల సంఘంనేతలు







ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యాలు

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ పి.జగదీష్‌ని సోమవారం జిల్లా పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు మర్యాద పూర్వకంగాకలిశారు. జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్‌పాల్,శ్రీనివాసుల నాయుడు, శివ ప్రసాద్, లక్ష్మీనారాయణ, ఆనంద్‌లు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.